సమస్యలపై స్పందించకపోవడం సిగ్గుచేటు

హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి : రాస్తారోకోలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు

తిరుపతి- వేలూరు జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న వీవోఏలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వీవోఏలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 36 గంటల పాటు వంటావార్పు నిరసన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని, వెంటనే వీవోఏ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు విఓఏ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు ధర్నా ముగింపు సందర్భంగా తిరుపతి– వేలూరు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాస్తారోకోను భగ్నం చేయడానికి టూటౌన్ సిఐ, ఎస్ఐలు నిలువరించే ప్రయత్నం చేసినా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పడితే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వీవోఏలకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.పది లక్షలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘ సభ్యులు నుండి మహిళా మార్ట్‌ల ద్వారా వస్తువులు కొనాలని ఒత్తిడి తీసుకురావడం దారుణమన్నారు. ప్రజల దగ్గర డబ్బులున్నప్పుడు కొనుక్కుంటారని, బలవంతంగా వారి నుండి వస్తువులు కొనిపిచ్చే కార్యక్రమం మానుకోవాలని హితవుపలికారు. జిల్లాలో పెనుమూరు, జీడి నెల్లూరు, ఎస్ఆర్ పురం, గంగవరం, పూతలపట్టు, చిత్తూరు, బంగారుపాళ్యం మండలాల్లో అధికారులు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై మహిళా సంఘ సభ్యులకు కూడా తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్నదన్నారు. జిల్లాలో అధికారులు పోరాటం చేసే సందర్భంలోనే కుంటి సాకులతో అన్ని రకాల పనులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. మిగతా సమయంలో పనులు గుర్తుకు రావా తీరు మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. హక్కుల కోసం పోరాడే హక్కు ఎవరికైనా ఉందని దానిని అడ్డుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెలుగు సంస్థలో పనిచేస్తున్న విఓఎలకు మెడపై కత్తిలా ఉన్న 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విఓఎల విలీనం ఆపాలని, సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. విఓఎల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వెలుగు యానిమేటర్స్ విఓఎలు కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నా రెండో రోజు కొనసాగింది. రాత్రిపూట కూడా మొక్కవోని దీక్షతో తమ ఆందోళన కొనసాగించారు. వంటావార్పు కార్యక్రమం కూడా అక్కడే కొనసాగించి భోజనాలు చేశారు. విఓఎల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు జీను రాజశేఖర్, కార్యదర్శి పి.నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీధర్, మంగమ్మ, శేషాద్రి, సహాయ కార్యదర్శులు మణి, చంద్రకళ విఓఏల పాల్గొన్నారు.

ఎలక్షన్ గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా సచివాలయంలోని ఎలక్షన్ గోడౌన్‌లో భద్రపరిచిన ఈవిఎంల కుబెల్ ఇంజనీర్లచే కొనసాగుతున్న అక్సెప్టేన్స్ టెస్ట్ ప్రొసీజర్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పరిశీలించారు. బుధవారం ఉదయం బెల్ కంపెనీ ప్రతినిధులు ఈవీఎంలకు అక్సెప్టేన్స్ టెస్ట్ ప్రొసీజర్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో రెండంచెల భద్రత నడుమ 12 మంది బెల్ ఇంజనీర్ల సమక్షంలో ఈనెల 16 నుండి ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాకు కొత్తగా బెల్ కంపెనీ నుండి చేరుకున్న 2,510 బ్యాలెట్ యూనిట్లు, 4,390 కంట్రోల్ యూనిట్లు, 3617 వివి పాడ్స్‌లకు అక్సెప్టేన్స్ టెస్ట్ ప్రొసీజర్‌ను చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గతంలో ఉన్న పాత 2,353 బ్యాలెట్ యూనిట్లు, 1,448 కంట్రోల్ యూనిట్లు, 1,711 వివి పాడ్స్ ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24/7 పటిష్ట పోలీస్ భద్రత, సిసి కెమరాల పర్యవేక్షణ, విజిటింగ్ రిజిస్టర్ వంటి తదితరాలు ఏర్పాటు చేసామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ నాయుడు, ఎన్నికల సూపరింటెండెంట్ బ్యూలా, ఎలక్షన్స్ సెల్‌సిబ్బంది ఉమాపతి, మనోజ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్

పోషకాహారం పంపిణీలో నిర్లక్ష్యం

ఖర్జూరంలో పాము కలేబరం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ సెంటర్ల ద్వారా గర్భిణులు, బాలింత, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తోంది. ఈ పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోంది ఏకంగా మనుషులు వారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. బుధవారం మండలంలోని జంబువారిపల్లి పంచాయతీ శాంతినగర్ గ్రామంలో గర్భిణులకు ప్రభుత్వం ద్వారా అందించే పోషకాహారంలో పంపిణీ చేసిన ఖర్జూరం ప్యాకెట్‌లో పాము కళేబరం ఉంది. ఇది చూసిన గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే పంపిణీ చేసిన అంగన్వాడీ కార్యకర్తకు సమాచారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల్లో రక్తహీనత తగ్గించి మాతా శిశు మరణాలను తగ్గించేలా పౌష్టికాహారం అందించాలనే ఉదేశ్యంతో అంగన్వాడీ సెంటర్ల ద్వారా నెలకు వారికి కావల్సిన పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తోంది. కానీ పంపిణీ చేస్తున్న పౌష్టికఆహారంలో ప్యాకెట్ తయారు చేసే నిర్వాహకుల నిర్లక్ష్యంతో గర్భిణులు, చిన్నపిల్లలు, బాలింతలు ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతోంది. కనీస జాగ్రత్తలు కూడా పాటించకుండా చేస్తున్న ఇటువంటి ఆహార పంపిణీ కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి సక్రమమైన పద్ధతిలో పంపిణీ చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఖర్జూరం ప్యాకెట్‌లో ఉన్న పాము కలేబరం

నాసిరకం ఫుడ్‌తో ప్రాణాలతో చెలగాటమాడొద్దు..

కాంట్రాక్టర్ రద్దుచేసి ప్రభుత్వమే సరఫరా చేయాలి: సిఐటియు

చిత్తూరు అర్బన్: అంగన్వాడీ సెంటర్ ద్వారా జగనన్న పోషణ కిట్లు సరఫరా చేస్తున్న ఆహారంలో నాసిరకంగా ఉండడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, బంగారుపాళ్యం మండలం ఓబులవారిపల్లిలో లబ్ధిదారులకు ఇచ్చిన జగనన్న కిట్టలో పాము కళేబరం ఉండడం దారుణమని, ఇలాంటి సంఘటనలు మొదటి నుంచి యూనియన్ చెబుతున్న పట్టించుకోని ప్రభుత్వం అధికారులు తీరును ఖండిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడొద్దని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా అధ్యక్ష ఏపీ లలిత, షకీలాలు నాణ్యత కలిగిన ఆహారం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారుపాలెం మండలం ఓబులవారి పంచాయతీలో జగనన్న కిట్లు అంగన్వాడీ కేంద్రాల నుండి లబ్ధిదారులకు సరఫరా చేయగా ఖర్జూర ప్యాకెట్‌ను ఓపెన్ చేయగా అందులో పాము కళేబరం ఉండడంతో లబ్ధిదారులు షాక్‌కు గురయ్యారని, ఇలాంటివి సరఫరా చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే సూపర్వైజర్ సిడిపిఓలకు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యంగా ఎవరో ఉద్దేశపూర్వకంగా చేశారని సమాధానం చెప్పడం దారుణమన్నారు. ఇటువంటివి అనేక సందర్భాల్లో అధికారుల దష్టికి తీసుకువస్తున్నప్పటికీ జగనన్న కిట్టు సరఫరా చేస్తున్న వస్తువులను నాణ్యతగా లేవని రాగి పిండి జొన్న పిండిలో పురుగులు వస్తున్నాయని ఖర్జూరం ప్యాకెట్‌లో ఈ పరిస్థితి ఉందని ఇలాంటి ఆహారం గర్భిణీలకు బాలింతలకు సరఫరా చేసి వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌కు సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని కాంట్రాక్టు ద్వారా కాకుండా ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావతం అవుతే లబ్ధిదారులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

డ్రాప్ అవుట్‌లు లేకుండా చూడాలి: కలెక్టర్

విద్యాశాఖ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలలో చదివేటట్టు చూడాలని, డ్రాప్ అవుట్‌లు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ స్థాయిలలో విద్యార్థులు కొంతమంది ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారని వీరి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి తరగతి నుంచి విద్యార్థులు సంఖ్యలను సరిపోల్చాలని క్షేత్రస్థాయిలో ఈ వివరాలు సేకరించాలని తెలిపారు. చిత్తూరు జిల్లా ప్రధానంగా సరిహద్దులో ఉండటం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదివే అవకాశం ఉంటుందని పదవ తరగతి వరకు 817మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల్లో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అదేవిధంగా పదో తరగతి తర్వాత 6000 మంది విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నట్లు వివరాలు తెలుపుతున్నాయని అయితే పూర్తి సమాచారం సేకరించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్స్ ఉండకూడదని ఆ విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐఓ ప్రభాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, సమగ్ర శిక్ష ఎపిసి వెంకట రమణారెడ్డి, డీఈవో విజయేంద్ర రావు, డివిఈఒ దయానంద రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం : కలెక్టర్

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాకు కావాల్సిన ఈవీఎంలు రావడం జరిగిందని, రాండమైజేషన్ కార్యక్రమం ఈనెల 16నుంచి జరుగుతుందని నమోదుకు సంబంధించి అనుమతులుకు ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఆదేశాల కోసం చూస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు సంబంధించి ప్రక్రియ నిరంతరంగా జరుగుతోందని తెలిపారు. ఈవీఎంల యాక్సెప్టెన్సీ టెస్ట్ నిర్వహిస్తున్నారని, జిల్లాలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి కావాల్సిన ఈవీఎంలు రావడం జరిగిందని, పరిశీలన చేసేందుకు బెల్ ఇంజనీర్లు ఆ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న రాండమైజేషన్ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు గుర్తింపు కార్డులు పొంది హాజరు కావచ్చునని అన్నారు. ఆ సమయంలో ఓటు వేసే విధానం తెలియజేయడం జరుగుతుందని, వివి ప్యాడ్ పనితీరు పరిశీలించవచ్చునని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రెవెన్యూ అధికారులకు త్వరలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందనన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, వైఎస్ఆర్సిపి, టిడిపి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుంటుంది

చిత్తూరు ఎంపి రెడ్డప్ప

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డప్ప

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డప్ప తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, సఫాయి కర్మచారిపై జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపి ముఖ్యఅతిథిగా విచ్చేయగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. వీరితో పాటు ఎస్‌పి వై.రిషాంత్ రెడ్డి, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా కుల, మత, రాజకీయ, ప్రాంతాలకతీతంగా రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అర్హులకు వారి గడప వద్దకే సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలను తన దష్టికి తీసుకువస్తే అవసరమైతే జిల్లా కలెక్టర్, ఎస్‌పి, మంత్రులను సంప్రదించి పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో సభ్యులు తెలిపిన సమస్యలతో పాటు ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కషి చేస్తున్నామన్నారు. గత సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని, చట్టానికి లోబడి చర్యలుతీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితవాడల్లో శ్మశానవాటికల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన శ్మశాన వాటికలకు దారి సమస్యల ఉందని దీనిని పరిష్కరించాలన్నారు. చిత్తూరు రూరల్ మండలం బంగారెడ్డిపల్లిలలో 80 ఎస్‌టి కుటుంబాలు ఉన్నాయని ఇది మొత్తం అటవీ ప్రాంతమని ఇక్కడకి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చిత్తూరు దర్గాసర్కిల్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సుందరీకరణ చేయాలని, చిత్తూరు మున్సిపల్ పరిధిలో 49 డివిజన్‌లో గల శ్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, డివిజన్, మండల స్థాయిలో డివిఎంసి సమావేశాలు విధిగా నిర్వహించాలని, దీనితో పాటు సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, వీటితో పాటు పలు సమస్యలను సభలో జిల్లా కలెక్టర్ సభ దష్టికి తీసుకుని రాగా సభలో తెలిపిన అంశాలపై పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సఫాయి కమీషన్ పర్యటనలో భాగంగా తెలిపిన అంశాల పై చర్యలు తీసుకున్నామని, మున్సిపల్ ఆఫీసులో పనిచేసే అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బందికి మెడికల్ క్యాంప్ నిర్వహించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి డిఆర్డిఏ పిడి తులసి, పశు సంవర్థక శాఖ జెడి వెంకట్రావు, డిఎస్పిలు, చిత్తూరు, నగరి, పలమనేరు ఆర్డిఓలు రేణుక, సుజన, శివయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, మాదిగల అభివద్ధి సంక్షేమ సంఘం, చిత్తూరు పి.బాబు, ట్రైబల్ వెల్‌ఫేర్ అసోసియేషన్, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ ఏ. దేవరాజులు, సుబ్రమణ్యా సేవా సమితి, తవణంపల్లి మండలం సెక్రెటరీ ఎం.డేవిడ్, ఏపి అంబేద్కర్ యువజన సంఘం, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ వి.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు భూ సేకరణ

జిల్లా వ్యాప్తంగా మరో 6వేల మందికి పట్టాలు



ఇళ్లస్థలాల కేటాయింపుపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని భావించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ వచ్చిన దరఖాస్తులను బట్టి భూములను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. అలాగే ప్రాజెక్టులను చేపట్టేందుకు అటవీ భూములు అవసరం అని అందుకు పరిహారంగా రెవెన్యూ భూములను పరిశీలించాలని, సిజెఎఫ్ ఎస్ భూముల కు సంబంధించి పట్టాలు ఇచ్చేందుకు సిద్ధం చేయాలన్నారు.కలెక్టర్ బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్‌లతో కలిసి ఆర్‌డీఓలు, తహశీల్దారులు, సర్వేయర్లు మున్సిపల్ కమిషనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పుడు నిర్మిస్తున్న గహాలతో పాటు అదనంగా మరికొన్ని గహాలు నిర్మించాలని భావించడం జరిగిందని దరఖాస్తు చేసుకున్న వారికి ఇచ్చే విధంగా భూములను సేకరించాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి దరఖాస్తులు రావడం జరిగిందని సంబంధిత తాసిల్దారులు భూములను గుర్తించాలన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న కాలనీలకు సమాంతరంగా ఉంటే అన్ని ఏర్పాట్లు చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు సేకరించాల్సిన భూముల గురించి తహశీల్దారులను అడిగారు. రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు స్థలాలను గుర్తించాలని తెలిపారు. అలాగే చిత్తూరు, పలమనేరు, నగిరి, పుంగనూరులలో పలువురు సన్నద్ధంగా ఉన్నారని వారి నుంచి అంగీకార పత్రాలు తీసుకోవాలని జిల్లా సైనిక అధికారికి సూచించారు. దీనికిసంబంధించి మార్కెట్ ధర ప్రకారం ఒక్కొక్కరికి నాలుగు సెంట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. సిజెఎఫ్ఎస్ భూములకు సంబంధించి ఇంకా అవసరమైన భూములను సేకరించి హక్కులను ఇచ్చేందుకు పత్రాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో పలు ప్రాజెక్టులకు సంబంధించి ఫారెస్ట్ భూములు అవసరమని అందుకు పరిహారంగా రెవెన్యూ భూములు ఇచ్చేందుకు ఆ భూములను గుర్తించాలన్నారు. వారం లోపల ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లయితే పలు ప్రాజెక్టులు వేగవంతం అవుతాయని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే రెవెన్యూ అధికారులకు సహకరించేందుకు పలువురు అవసరం అవుతారని వారికి త్వరలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు రేణుక, సుజన, శివయ్య, పిడి హౌసింగ్ పద్మనాభం, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్లు తహశీల్దార్లు పాల్గొన్నారు.

చెట్టు పై నుండి పడి టీటీడీ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టీటీడీ తిరుపతి గోశాలలో చెట్టుపై నుంచి పడి కాంట్రాక్టు ఉద్యోగం మతి చెందిన ఘటన బుధవారం చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం తొండవాడ భజన గుడి ఎదురుగా నివాసముంటున్న కే.నందకుమార్ టిటిడి గోశాలలో కాంట్రాక్ట్ ఉద్యోగ పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం గోశాలలో ఉన్న ఎలక చెట్టు కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కొమ్మ విరిగి కింద పడి తలకు గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అయింది. తోటి ఉద్యోగులు వెంటనే స్పందించి గాయపడ్డ నందకుమార్ రుయా ఆసుపత్రి తరలించే లోపే మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర మహిళా సదస్సును జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి- క్యాంపస్ : సంక్షేమ సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు మారాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతిలో కొర్లగుంట జంక్షన్‌లో ఉన్న టిఎంఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతున్నది సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపు నిచ్చారు. దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, దావాలే, డి.రమాదేవి, మూలం రమేష్, కే.సుబ్బారావుమ్మ, కే.ధనలక్ష్మి రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు హాజరు అవుతున్నారన్నారు. ఈ సదస్సుకు డాక్టర్ పి.సాయి లక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షతన నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా సుందరయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆకలి, అవిద్య, అసమానతలు, వేధింపులు, అత్యాచారాలు, ఉపాధి హామీ, ఉపాధి లేమి, ఘనమైన వేతనాలు పెరుగుతున్న భారాలు కష్టాలు కన్నీళ్ళకు అతిలేని వివరా నేపథ్యంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సు దీన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలను హింసను పెట్రాగిచ్చే విధంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన మద్యం పైన వచ్చే ఆదాయాన్ని ఏటేటా పెంచుకుంటూ మధ్యాహ్నం నిషేధించే దాన్ని నీరు చేర్చడం జరుగుతుందన్నారు. మద్యం వల్ల మత్తుమందులతో పోర్న్ సైట్స్ ప్రభావంతో మహిళల పైన నేరాలు సురీతంగా పెరిగిపోతున్నాయన్నారు. మహిళల సమానత్వ సాధన కోసం ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు రాష్ట్రంలో మహిళా ఉద్యమాలను సిపిఎం బలపరుస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డాక్టర్ పి. సాయిలక్ష్మి, ఎం.జయంతి, ఎస్.జయచంద్ర, బాలసుబ్రమణ్యం, మాధవ కష్ణ, నరేంద్ర, సోమశేఖర్, మల్లికార్జున, పి.హేమలత, తదితరులు పాల్గొన్నారు.

1075 రోజులకు చేరుకున్న

టిటిడి అటవీ కార్మికుల రిలే దీక్షలు

చైర్మన్ భూమన స్పందించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: టీటీడీ అటవీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1075 రోజులకు చేరుకున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. బుధవారం అటవీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన కందారపు మురళి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. న్యాయమైన సమస్యల పరిష్కారంకై పోరాడుతున్న అటవీ కార్మికుల పట్ల టిటిడి యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరి సబబుగా లేదని ఆయన విమర్శించారు. 2019వ సంవత్సరంలో టైంస్కేల్ ఇస్తామని బోర్డు తీర్మానం చేసిందని, ఆ తీర్మానాన్ని అమలు చేయకపోగా, కొందరిని పర్మినెంట్ చేసి కొందరిని వీధుల పాలు చేయడం సమంజసం కాదని అన్నారు. తిరుపతి శాసన సభ్యుడుగా, స్థానిక ప్రజల వెతలు తెలిసిన భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా సమస్య పరిష్కారంలో జోక్యం చేసుకోవాలని, పేద అటవీ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యాయమైన సమస్య పరిష్కారానికి మూడేళ్లుగా నిరాహార దీక్షలు చేయడం ధార్మిక సంస్థలో ధర్మమా అని ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఇంత దీర్ఘకాలం పాటు సాగుతున్న పోరాటం మరొకటి లేదని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో టిటిడి అటవీ కార్మికుల యూనియన్ నాయకులు సురేష్, సురేంద్ర, కష్ణమూర్తి, కష్ణ, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

రేపు సదుంలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -సోమల: సదుంలో ఎంపిడివో కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు పలుశాఖల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కారం చేసుకొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - పాలసముద్రం: ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి లక్ష్యాలను సాధిచేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపిడివో ప్రేమ్‌రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాలలో మౌళిక సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యంపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సచివాలయ సేవల పురోగతిపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్ధేశించిన అభివృద్ధి పనులు సాధించేందుకు 22 మంది నోడల్ ఆఫీసర్లుగా మండల అధికారులను నియమించినట్లుల తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో మార్గనెట్, ఈఓఆర్డి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-చౌడేపల్లి: ఈ నెల 13న కబడ్డీ జట్లను ఎంపిక చేయనున్నట్లు కబడ్డీ జిల్లా సంఘం కార్యదర్శి రామచంద్ర, పిఇటి రాజేంద్ర తెలిపారు. చిత్తూరు జిల్లాలో 17ఏళ్ల లోపు బాలబాలికలను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 13న స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రులు చొరవ చూపాలి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పదో తరగతి విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకోవాలని జెడ్పీ బాలికల హైస్కూల్ హెచ్‌ఎం గౌహర్ సుల్తాన అన్నారు. బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థినిలు ప్రతిభ చూపాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల చొరవ అవసరం అన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రభుత్వ పతనం: సిపిఐ

ప్రజాశక్తి- పుంగనూరు: విద్యుత్ చార్జీల పెంపుతో రాష్ట్ర ప్రభుత్వ పతనం ఖాయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జనార్ధన్ పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల తక్షణం తగ్గించాలంటూ బుధవారం పుంగనూరు పట్టనంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ బూటకపు హామీలతో గద్దెనెక్కిన సీఎం చార్జీల మోత మోగిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణం చార్జీలు తగ్గించకుంటే రాబోయే ఎన్నికలలో తగిని బుద్ది చెబుతామన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రామ్మూర్తి, మున్నా, రామచంద్ర, వెంకటేష్, మంజు, రామన్న, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత ఇంటి స్థలాల కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎఐటియుసి చేపట్టిన ధర్నాకి జనార్ధన్ పాల్గొన్నారు. రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. హమాలీ వర్కర్స్ న్యాయ పరమైన డిమాండ్‌ను తక్షణమే పరిష్కరించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి కార్యదర్శి హమాలీ యూనియన్ నేత వెంకటేష్ మాట్లాడుతూ పేదలైన హమాలీలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. హమాలీలకు పక్కా ఇళ్లు, గుర్తింపు కార్డులు, పిఎఫ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మణి, బాబు రమణ, జోసెఫ్, సుధాకర్, సూరి సుబ్బు పాల్గొన్నారు.

టైర్లు నిర్వహణ సక్రమంగా ఉండాలి

ప్రజాశక్తి-పుంగనూరు: టైర్లు నిర్వహణ సక్రమంగా ఉంటేనే ఖర్చు తగ్గుతుందని చిత్తూరు ప్రజారవాణా అధికారి జితేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం పుంగనూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన టైర్లు సంరక్షణ పక్షోత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆదర్శ ఉద్యోగులను అభినందించారు. అత్యధికంగా హెచ్‌ఎస్‌డి ఆయిల్ పొదుపు చేసిన డ్రైవర్ చలపతి, హరినాథ్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులో అత్యంత ఈపీకే సాధించిన కిషోర్‌కుమార్, పల్లె వెలుగు సర్వీస్‌లో ఈపీకే సాధించిన కండక్టర్ మహబూబ్‌బాషాలకు నగదు బహుమతిని అందించారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్, గ్యారేజ్ సూపర్వైజర్ రాధాకష్ణ పాల్గొన్నారు.

శ్మశాన స్థలాన్ని కాపాడండి

ప్రజాశక్తి -గంగవరం: అక్రమార్కుల చెర నుంచి స్మశాన స్థలాన్ని కాపాడాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట బాధితులతో కలసి ధర్నా చేశారు. మానవహక్కుల నాయకులు మునిరత్నం, పార్థసారథి, మణి మాట్లాడుతూ మండలంలోని కీలపట్ల గ్రామంలో సర్వే నెంబర్ 19/4బిలో 1.45సెంట్లు భూమిని 50ఏళ్ల కిందట అదే గ్రామానికి చెందిన గురువాచారి కంసల కులస్తులకు స్మశానానికి కేటాయించారని తెలిపారు. వీరి కుటుంబీకులు గ్రామంలో లేకపోవడంతో అదును అదును చూసి ఉప సర్పంచ్ శ్రీనివాసులు, త్యాగరాజులు ఆక్రమించుకొని సాగు చేస్తున్నారన్నారు. ఈ విషయంగా అనేక సార్లు గురవాచారి కుమారుడు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. కలెక్టరేట్‌లో స్పందనలో ఫిర్యాదు చేయడంతో సర్వేయరు, బాధితుడిపై ఉపసర్పంచ్ దౌర్జన్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

సచివాలయాన్ని సందర్శిస్తున్న కేంద్ర బృందం

సచివాలయ సేవలు భేష్

ప్రజాశక్తి -కార్వేటినగరం: ప్రభుత్వం అమలు చేస్తున్న సచివాలయ సేవలు బేషుగ్గా ఉన్నాయని ఐఎస్‌వో కేంద్ర బృందం అధికారిణి శిరిష అన్నారు. బుధవారం మండలంలోని సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయిలో సేవలు అందించడం వల్ల ప్రజల సత్వర సేవలు అందుతాయన్నారు. రికార్డులను పరిశీలించి విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, ఈవో పీఎస్ మణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాబు బెయిల్ రద్దు .. ఆగిన అభిమాని గుండె..

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్ రద్దు కావడంలో ఆయన అభిమాని మనస్తాపంతో గుండెపోటు గురై మృతి చెందాడు. మండలంలోని వి.వి.పురంకి చెందిన ఆంజనేయులు నాయుడు(68) టిడిపిలో గత 30 ఏళ్లుగా క్రియాశీలక సభ్యులుగా ఉన్నారు. చంద్రబాబు వీరాభిమానిగా పేరున్న ఆంజనేయులు మంగళవారం బెయిల్ పిటిషన్ రదు కావడంతో నిరాశ చెందిన మనస్తాపానికి గురై గుండెపోటుతో అకస్మాత్తుగాకుప్ప కూలిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు. బంధువులు ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు భీమినేని చిట్టిబాబునాయుడు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. విరి వెంట బాలాజీ నాయుడు, వేమననాయుడు, దేవరాజులునాయుడు, సిద్దయ్యశెట్టి, ధనుంజయనాయుడు ఉన్నారు.

దాతృత్వం చాటుకున్న మంత్రి

ప్రజాశక్తి-నగరి: వికలాంగుడికి మూడు చక్రాల సైకిల్‌ను అందించి మంత్రి ఆర్‌కే రోజా తన దాతృత్వాన్ని చాటుకుంది. కెవిఆర్‌పేటకు చెందిన శివలింగంకు షుగర్ వ్యాధి కారణంగా కాలును తీసేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రి రోజాను శివలింగం మొరపెట్టుకున్నారు. దీంతో మంత్రి వికలాంగుడికి బుధవారం సైకిల్ తెప్పించి ఇచ్చింది. దీంతో ఆ వికలాంగుడి ఆనందానికి అవదులులేకుండా పోయింది. మంత్రికి కృతఘ్నతలు తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

చిత్తూరు అర్బన్: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు నేతత్వంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కోర్టు ఎదుట వైకాపా నాయకులు కార్పొరేటర్ జ్ఞాన జగదీష్ నేతత్వంలో భారీ కేకుకట్ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. నగర మేయర్ అముదా, భూపేష్ గోపీ నాథ్, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో వైసిపి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. జ్ఞాన జగదీష్ మాట్లాడు తూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వంలో చిత్తూర్లులో అన్ని స్థానాలు వైకాపా కైవసం చేసుకుంటుందన్నారు.

బంగారుపాళ్యం: రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేసి మంత్రి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, నాయకులు శిరీష్‌రెడ్డి, జయ కుమార్, దత్తురెడ్డి, నాయకులు పాల్గొన్నారు

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేటలో వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుహేబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మంత్రి జన్మదినాన్ని జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 50 మంది రోగులు, గర్భిణులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మోనిక, ఎంపీటీసీ సరస్వతి, నాయకులు గురునాథ్‌రెడ్డి, గంగిరెడ్డి, గట్టప్ప, ఉదయ్, అంజాద్ పాల్గొన్నారు.

కార్వేటినగరం: మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి కుమార్తె కపాలక్ష్మి, ఎంపీపీ లతబాలాజీ లత బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్రెడ్డి. లోకనాధరెడ్డి, దాము, రాజగోపాలరెడ్డి, పద్మనాశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

సోమల: సదుం బస్టాండు కూడలిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. అదేవిధంగా సోమల మండలంలోని అన్ని పంచాయతీలలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

చౌడేపల్లి: మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన సందర్భంగా మృత్యుంజేశ్వర స్వామి ఆలయంలో అభిమానులు విశేష పూజలు చేసి101 టెంకాయల కొట్టారు.కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి, నాయకులు దామోదర్‌రాజు, అంజిబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: వైసిపి మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం రొంపిచర్లలో కేక్ కట్ చేసి మంత్రి జన్మదినాన్ని జరుపుకున్నారు. సాయి ద్వారక కళాశాలలో కరస్పాండెంట్ చింతల ద్వారకనాథ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మంత్రి పీఏ తుకారాం, నాయకులు సలీంబాషా, రెడ్డీశ్వర్‌రెడ్డి, విజయశేఖర్, రెడ్డెప్ప, హరినాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను పుంగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రైవేట్ బస్టాండ్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైకాపా నాయకులు కేకుకట్ చేసి , అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు హలీంభాష, వెంకట్ రెడ్డియాదవ్, నాగభూషణం, రహమతుల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానప్రసన్నచంద్రరెడ్డియాదవ్, అమరనాథ్ రెడ్డి ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని పీఎల్ఆర్ హెూటల్‌లోఎంపీపీ మొగసాల రెడ్డప్ప బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు, పురుషులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పిఎల్ఆర్ హెూటల్లో అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, వైస్ ఎంపీపీ రూపాజయకుమార్, నారాయణస్వామి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

ప్రజాశక్తి-సోమల: అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్య అధికారులు బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా వైద్య విద్యాధికారి గుణశేఖర్ బాలికల సంరక్షణ, విద్యాభివద్ధి, ఆరోగ్యం, బాల్య వివాహాలు, హెచ్ఐవి తదితర అంశాలపై తెలియజేశారు. గణాంక అధికారి జార్జ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలికల సంరక్షణ కోసం ' బేటి బచావ్ బేటి పడావో' కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు, సిహెచ్ఓ అమర్నాథ్, ఎంపిహెచ్ఈఓ కుమార్, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జయరాం, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా సదుం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి ఉదయ భాస్కర్, నీలకంఠ, వైద్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచెర్ల: బాలికల సంరక్షణా దినోత్సవం సందర్భంగా మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం కస్తూరిబా గురుకుల పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దినేష్, కేజీబీవీ ఎస్ఓ సుజాత, సీహెచ్ఓ కాంతమ్మ, అధికారులు రాజేశ్వరి, పంకజ, గీతాశ్రీ, గాయత్రి, వెంకటేశ్వరి, సుజాత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా గణాంక అధికారి గుణశేఖర్

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

-మాజీ మంత్రి అమరనాధరెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి అమరనాధరెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టారు. శంకర్రాయలపేట, శివాడి, నిడిగుంట, బొమ్మరాజుపల్లి గ్రామాల్లో పర్యటించారు. పంచాయతీ కేంద్రాలలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి వచ్చే ఎన్నికలలో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అదోగతిపాటు చేస్తోందని మండిపడ్డారు. ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు పక్క రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దూరదృష్టితో చంద్రబాబు అనేక ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే సీఎం జగన్ వాటిని నీరు గార్చారని విమర్శించారు. అనంతరం అమర్నాథరెడ్డి సమక్షంలో పలువురు వైకాపా నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో బాలాజీ, హరినాథ్, ఈశ్వర్, విజయరామిరెడ్డిలతో పాటు నిడిగుంటకాలనీ వాసులు ఉన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి, మాజీ ఎంపీపీ మురళి, పగడాల ప్రవీణ్ కుమార్, నాగిరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతకు వెన్నుదన్నుగా ఆర్‌బికెలు

ప్రజాశక్తి-నగరి: అన్నదాతకు వెన్నుదన్నుగా రైతుభరోసా కేంద్రాలు నిలుస్తున్నాయని మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం మండలంలోని ఓజీ కుప్పం గ్రామంలో రూ.22లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విత్తు నుంచి విక్రయం దాకా ఒకేచోట అందించాలన్నదే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతుకు కావలసిన సేవలన్ని చేరువయ్యాయన్నారు. భీమా, పంట నమోదు, హార్టికల్చర్, ప్రకతి వ్యసాయ పద్దతులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. గతంలా విత్తనాల కోసం పడిగాపులు, ఎరువుల కోసం ఆందోళనలు ఇప్పుడు లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీలు కన్నియప్ప, డిల్లి, కోఆప్షన్ సభ్యులు దస్తగిరి, ఎంపీడీవో లీలామాధవి, వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మండల సచివా లయ కన్వీనర్ హరి, సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రజా సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ లతబాలాజీ అధికారులను ఆదేశి ంచారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లా డారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ప్రజల అభ్యర్థనలు 80శాతం పరిష్క రించగా మరో 20శాతం నవంబరు లోపు పరిష్కరించాలన్నారు. మంజూరైన ఇరిగేషన్ పనులను ఏఈ రవిప్రకాష్ వివరించారు. మండలంలో రూ.13కోట్లతో మంజూరైన నాడునేడు పనుల పురోగతిని తెలియజేశారు. గ్రామాల్లో ఇనుప స్థంబాల స్థానంలో సిమెంటు స్థంబాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈ రియాజ్‌ని ఎంపిపి ఆదే శించారు. అనంతరం ఎంపిడిఒ మోహ నమురళి మాట్లాడుతూ జగనన్న గృహాలను త్వరితన పూర్తి చేయాని సూచించారు. ఉపాధిహామీ, అంగన్వాడీ, వెట ర్నరి శాఖలకు సంబందించిన అభివద్ధి పనుల ను వివరిం చారు. గైర్హాజరైన వివిద శాఖ అధికారులపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్రెడ్డి, సింగి ల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఏపీఓ జాహ్నవి, ఎపిఎం విజయకుమార్, డిటి లీలా వతి, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ప్రతి కుటుంబానికి ఆరోగ్య రక్ష

ప్రజాశక్తి కార్వేటినగరం: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేస్ తీర్చిదిద్దడానికి, ఆదర్శంగా ఉంచాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆశయమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అమ్మపల్లి సచివాలయం ఆవరణంలో సర్పంచ్ భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వైద్య సేవలు అందిస్తున్న జగనన్నకు ప్రజలు రుణపడి ఉండాలని పేర్కొన్నారు. శిభిరంలో అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్ చూపరులను ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ధనశేఖరవర్మ, శేఖర్రెడ్డి, లోకనాధనాయుడు, ఎంపీడీవో గోపినాథ్. డాక్టర్ కతిభాగ్యం పలువురు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ప్రతి ఒక్కరి ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా అన్నారు. బుధవారం మండలంలోని టేకు మంద సచివాలయంలోని గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తుంబకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చంగల్ రాయల్ ఆధ్వర్యంలో జరిగినది. పలువురికి వైద్యం చేపట్టి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి ఎంపీపీ అమరావతి వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు దత్త రెడ్డి సర్పంచులు రత్నయ్య

సుబ్రహ్మణ్యం పలువురు వైద్యులు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటరీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: జగనన్న సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని గంగాధర నెల్లూరు సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ బాబునాయుడు , ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్త వెంకటాపురం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడింది. శిబిరంలో 310 మంది ప్రజలు వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని, ఇందులో ఐదు మంది వివిధ ఆపరేషన్లకు ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో పాతపాల్యం సర్పంచ్ కష్ణమ నాయుడు, పాత వెంకటాపురం ఎంపీటీసీ లారెన్స్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి మండలంలోనివెంగం వారి పల్లి పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీపీ రెడ్డప్ప సర్పంచ్ రవిచంద్ర బాబు ఆధ్వర్యంలో వెం గం వారి పల్లి గ్రామంలో ఈ కార్యక్రమమునకు డాక్టర్ అపర్ణ డాక్టర్ గణపతి సర్జన్ డాక్టర్ విజయ్ చందర్ డాక్టర్ పద్మావతి 218 మందికి రక్త పరీక్షలు వైద్య పరీక్షలు బీపీ షుగర్ మరియు గర్భవతులు చిన్నపిల్లలకి రక్త పరీక్షలు వైద్య పరీక్షలు జరిపినారు36 మందికి కంటి పరీక్షలు జరిపి 7 మందిని ఉన్నత నెట్వర్క్ హాస్పిటల్కు రిఫర్ చేయడం జరిగినది ఈ కార్యక్రమమునకు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ. రవిచంద్రబాబు సెక్రెటరీ ఈ గణేష్ సూపర్వైజర్లు, సిహెచ్‌వోలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప

క్రైం న్యూస్

వ్యక్తి దారుణ హత్య

కత్తిపోట్లకు గురై మృతి చెందిన సాంబశివ పిళ్లై

ప్రజాశక్తి-వి.కోట: గొడవ చేయొద్దని మందలించిన ఇంటి యజమానిని హత్య చేసిన ఘటన మంగళవారం రాత్రి వి.కోట పట్టనంలో చోటు చేసుకొంది. స్థానికుల కథనం మేరకు.. పట్టనంలోని భారత నగర్‌లోని సాంబశివ పిళ్ళై (42) ఇంట్లో కాంచనమ్మ అద్దెకు ఉంటోంది. నారాయణ నగర్‌కు చెందిన ఆమె సోదరుడు బసవరాజు మంగళవారం రాత్రి సుమారు 10గంటలకు తన సోదరి కాంచనమ్మ వద్దకు గొడవకు దిగుతాడు. ఇంటి తలుపులు బాధుతుంటాన్ని గమనించిన సాంబశివ పిళ్ళై బసవరాజును మందలించబోయాడు. దీంతో ఆవేశంతో రగిలిపోయిన బసంరాజు సాంబశివ పిళ్ళైపై కత్తితో విచక్షనా రహితంగా పొడిచి అక్కడినుంచి పరారైయ్యాడు. రక్తపు మడుగులో ఉన్న సాంబశివ పిళ్ళైను కుటుంబీకులు అంబులెన్స్‌లో కుప్పం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సాంబశివ పిళ్ళై మృతి చెందినట్లు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న సిఐ లింగమ్మ కేసు నమోదు చేసి నింధితుని కోసం గాలిస్తున్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం

ప్రజాశక్తి-గంగవరం: ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బుధవారం స్థానిక సాయి శ్రీ చైతన్య కళాశాలలో అసోషియేషన్ అధ్యక్షుడు యుగంధర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 60మంది విద్యార్థులు రక్తదానం చేసనట్లు యుగంధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. సాయి శ్రీ చైతన్య, ఎంవీఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం వెంకటరమణారెడ్డి, కిషోర్‌కుమార్, ప్రమోద్ తోడ్పాటు అందించారు.

ధర్మకర్తల మండలి నియామకం

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ ఆలయ ధర్మకర్తల మండలిని నియమిస్తూ ప్రభత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈవో చంద్రమౌళి ఓ ప్రకటనలో తెలిపారు. 11 మంది సభ్యులకు స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలియజేశారు. కమిటీ సభ్యులుగా వి.నాగరాజ రెడ్డి, ఎస్ పవన్‌కుమార్, రజిని, రాందాస్, రాజేష్, భారతి, బుద్ధమ్మ, భాస్కర్ రెడ్డి, లక్ష్మీదేవమ్మ, హైమావతి, రెడ్డమ్మ, ఆలయ ప్రధాన అర్చకుడు గంగిరెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యులుగా పేర్లు ఖరారు అయ్యాయన్నారు. ఈనెల 15 నుంచి అమ్మవారి దసరా ఉత్సవాల నేపథ్యంలో నూతన ధర్మకర్తల మండలి త్వరలో పదవీబాధ్యతలు చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆలయ చైర్మన్‌గా పుంగనూరుకు చెందిన నాగరాజరెడ్డి నియామకం లాంచనం కానున్నట్లు తెలిసింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడిగా, రెండుసార్లు పుంగనూరు ఏఎంసి చైర్మన్‌గా, మంచి అనుభవం ఉన్న నాయకుడుగా నాగరాజు రెడ్డి గుర్తింపు పొందారు. కమిటీ సభ్యులలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ చౌడేపల్లికి చెందిన పవన్‌కుమార్, పుంగనూరుకు చెందిన రాజేష్‌లకు స్థానం లభించింది. ఆరు మంది మహిళలకు ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించారు.

అంధకారంలో కొత్తపేట

వెలగని వీధి దీపాలు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమలలోని కొత్తపేట వీధిలో గత 20 రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో వద్దులు పిల్లలు వీధుల్లో తిరగాలంటే చీకట్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు 60 కుటుంబాల వారు ఈ ప్రాంతంలో నివసిస్తూ ఉండగా 20 రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో నిత్యవసర సరుకుల కోసం రోడ్డు పైకి రావాలంటే చీకట్లో రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెంటనే వీధి దీపాలు వెలిగించి చీకట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్ ను ప్రజాశక్తి అడగగా ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం లోపు సమస్య పరిష్కరించి వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి

టెండర్ నోటీసు నెం.05/డి.యమ్/2023-2024 తేది: 11.10.2023

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి పరిధిలో గల తుమ్మలగుంట, కె.వి.యస్.స్పోర్ట్స్ పార్క్ నందు 23mm thick synthetic surface track పనికి అవసరమైన రేట్లు కొరకు ఉపాధ్యక్షులు వారు సీల్డు కొటేషన్స్ కోరుచున్నారు. దరఖాస్తుదారులు టెండరు ప్రకటన యొక్క పూర్తి వివరములకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, తుడ, తిరుపతి వారిని సంప్రదించవలయును మరియు తుడ వెబ్‌సైట్ www.tudaap.in లో చూడగలరు.

సం/- యస్.హరికృష్ణ, యం.ఏ, యం.ఫిల్, ఉపాధ్యక్షులు, తుడా, తిరుపతి